TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్  సంపుటి :01  సంచిక : 131  గురువారం 02-01-2025  పేజీలు :05  వేల : 05/-

## రైతులకు ప్రధాని మోదీ వరాలు



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 01 :** ప్రకృతి విపత్తులతో విలవిలలాడుతున్న రైతులకు తామున్నామన్న భరోసా కల్పించేందుకు పలు చర్యలు తీసుకుంది. కొత్త ఏడాదిని రైతునామసంవత్సరంగా ప్రకటిస్తూ....తొలిసారి జరిగిన కేబినెట్‌లో అన్నదాతలకు అద్భుతమైన గిఫ్ట్‌లను అందించింది.2025 కొత్తఏడాది రైతులకు గుడ్‌న్యూస్ చెబుతూ..కేంద్రం రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టింది. ఈసందర్భంగా జరిగిన తొలి కేంద్రకేబినెట్ లో పలు కీలకనిర్ణయాలు తీసుకుంది మోదీ సర్కార్. ప్రకృతి వైపరిత్యాలతో తల్లడిల్లుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రధాని ఫసల్ బీమా యోజన పరిధిని పెంచింది. ఇందుకు 69 వేల 515 కోట్లు ఈ పథకానికి కేటాయించింది. ఈ పథకంతో 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంతేకాకుండా పీఎం ఫసల్ బీమా యోజనలో మార్పులు చేశారు. 23 రాష్ట్రాలకు , 4 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ పథకంలో భాగస్వామ్యం ఉంది. అయితే బీమా చెల్లింపు విషయంలో ఈశాన్య రాష్ట్రాలకు 90 శాతం ప్రీమియంను కేంద్రమే భరించబోతోంది. మిగతా రాష్ట్రాల్లో 50 శాతం చెల్లిస్తారు.. మరోవైపు ఎరువులపై సబ్సిడీని పెంచింది కేంద్రం.. విపత్తు తీవ్రతను తగ్గించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్.. ఈ సంవత్సరాన్ని రైతు సంక్షేమ సంవత్సరంగా ప్రధాని మోదీ ప్రకటించారని అన్నారు. ఫసల్ బీమా యోజన రైతు జీవితాల్లో గణనీయమైన మార్పును తెచ్చిందన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం 11.9 లక్షల కోట్లు గత పదేళ్లలో ఖర్చు చేసినట్టు వెల్లడించారు. అంతేకాదు 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేసింది కేంద్రం.ఇక డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా 1350 రూపాయలకే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.

## మెడిసిన్ చదవాలనుకున్న విద్యార్థులే టార్గెట్

**గుంటూర్ (మన వెలుగు) జనవరి 01 :** మెడిసిన్ చదవాలనుకున్న విద్యార్థులే టార్గెట్‌గా దొంగ ముఠాలు రెచ్చిపోతున్నారు. తక్కువ ఖర్చుతో మెడిసిన్ చదివేందుకు అవకాశం కల్పిస్తామంటూ పెద్ద మొత్తంలో డబ్బుల దండుకుంటున్నారు. తీరా వెళ్లాక కాలేజీల్లోకి అనుమతించకపోవడంతో అసలు విషయం వెలుగులోకి వస్తోంది. ఈ క్రమంలోనే గుంటూరు కేంద్రంగా సాగుతున్న దందాకు పోలీసులు చెక్ పెట్టారు.విదేశాల్లో మెడిసిన్ చదువుకోసం ప్రతి ఏటా వేలాది మంది తెలుగు రాష్ట్రాల నుండి వెళుతుంటారు. ఈ క్రమంలోనే కన్సల్టెన్సీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఫిలిప్పైన్స్ తోపాటు యూరప్ దేశాల్లో మెడిసిన్ చదవటానికి తక్కువ ఖర్చు అవుతుందని కన్సల్టెన్సీలు ప్రచారం చేస్తున్నాయి. దీంతో మధ్యతరగతి వారు తమ పిల్లలను విదేశాలకు పంపి మెడిసిన్ చదివించాలని ఆశ పడుతన్నారు. పెద్ద మొత్తంలో ఫీజుల చెల్లించి, పిల్లలను పంపించేందుకు సిద్ధమైన తల్లిదండ్రులకు భారీ షాక్ తగిలింది.విదేశాల్లో మెడిసిన్ చదివించాలనుకున్న తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకుని కొన్ని కన్సల్టెన్సీలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇష్టం వచ్చినట్లు బాధితుల వద్ద నుండి వసూలు చేస్తున్నాయి. గుంటూరుకు చెందిన రైట్ ఛాయిస్ కన్సల్టెన్సీ గత కొంతకాలంగా ఫిలిప్పైన్స్‌లో మెడిసిన్ చదువుకునేందుకు విద్యార్థులను పంపుతోంది. ఈ క్రమంలోనే పల్నాడు జిల్లాకు చెందిన శ్రీనివాసరావు తన కొడుకు అనిల్ కుమార్‌ను ఫిలిప్పైన్స్ పంపించేందుకు సిద్దమై, రైట్ ఛాయిస్ నిర్వాహకుడు కన్నా రవితేజ ను కలిశాడు. తక్కువలోనే ఖర్చువుతుందని రవితేజ నమ్మబలికాడు. అనిల్ కుమార్ ను ఫిలిప్పైన్స్ పంపించారు.అక్కడ కాలేజ్ ఫీజ్, హాస్టల్ మొత్తం తామే చెల్లిస్తామని అందుకు గాను రూ. 21,59,000 అవుతుందని చెప్పి ఆ డబ్బులు కట్టించుకున్నారు. అయితే ఆ మొత్తాన్ని రవితేజ చదువుతున్న కాలేజ్‌లో రైట్ ఛాయిస్ నిర్వాహకులు చెల్లించలేదు. దీంతో అనిల్ కుమార్ ను కాలేజ్‌కు రానివ్వడం లేదు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు తన కుమారుడి ఫీజ్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశాడు. శ్రీనివాసరావు చెప్పిన వినకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటమే కాకుండా పాస్ పోర్ట్ మావద్దే ఉందని బెదిరింపులకు దిగారు నిర్వహకులు. దీంతో మోసపోయామని గ్రహించిన శ్రీనివాసరావు పోలీసులను ఆశ్రయించాడు.రంగంలోకి దిగిన వట్టిచెరుకూరు పోలీసులు రవితేజ తోపాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. రవితేజ పాస్ పోర్టును స్వాధీనం చేసుకున్నారు. లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తామని గుంటూరు సౌత్ డిఎస్పీ మల్లిఖార్జున రావు చెప్పారు. విద్యార్థుల పాస్ పోర్ట్ లు నిర్వాహకుల వద్ద ఉంచుకుని వారి తల్లిదండ్రులను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్నట్లు గుర్తించామన్నారు.




## బరిలోకి కోడి పుంజులు


**కాకినాడ (మన వెలుగు) జనవరి 01 :**

కాకినాడ జిల్లా పిఠాపురంలోనూ పందెం రాయుళ్లు సై అంటున్నారు. న్యూ ఇయర్ వేడుకల వేళ రెండు వారాల ముందే సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు మాజీ ఎమ్మెల్యే వర్మ. కోడి పందాల విషయంలో శుభవార్త చెప్పారు.ఏపీలో సంక్రాంతికి ముందే కోళ్లు కత్తులు దూస్తున్నాయి. పొంగల్‌కి రెండు వారాల ముందే పందెం రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అంటున్నారు. బరులు గీసి బస్తీ మే సవాల్ అంటున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోనూ కోడి పందాలు షురూ అయ్యాయ్. నూతన సంవత్సరం సందర్భంగా పెద్దయెత్తున చేరుకున్న అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ. 13 రోజులు ముందే పిఠాపురంలో సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఆయన.. కోడి పందాలకు పచ్చజెండా ఊపారు. కత్తులు కట్టని కోడిపుంజులను దువ్వి మరీ బరిలోకి దింపారు వర్మ. పందెంలో అలసిపోయిన కోడిపుంజుకు నోటితో నీళ్లు కొట్టి పందానికి పంపారు. అభిమానుల కేరింతల మధ్య కొద్దిసేపు కోడి పందాలును వీక్షించారు. ఈ సందర్భంగా.. సంప్రదాయాలను కూటమి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు వర్మ.పిఠాపురంలో సాంప్రదాయ కోడి పందాలు, ఎడ్ల పందాలు జరుగుతాయని ప్రకటించారు. అయితే.. కోడిపుంజులకు కత్తులు కట్టకుండా, హింసించకుండా జరిగే సాంప్రదాయాలను మాత్రమే ప్రోత్సహిస్తామని చెప్పారు. గ్యాంబ్లింగ్ లాంటి జూదాలను ఆడకూడదని పిలుపునిచ్చారు. గ్యాంబ్లింగ్ ఆడడం చట్ట వ్యతిరేకమని స్పష్టం చేశారు



## ఒంటి నిండా బంగారంతో తిరుమల కొండపైకి

**తిరుపతి (మన వెలుగు) జనవరి 01 :** శ్రీవారిని దర్శించుకునేందుకు తిరుమల కొండపైకి వచ్చిన ఓ భక్తుడు అందరిని ఆకట్టుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్ దాదాపు 5 కిలోల బంగారు ఆభర ణాలు ధరించి తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు.న్యూ ఇయర్ రోజు శ్రీవారిని దర్శించుకునేందుకు తిరుమల కొండపైకి వచ్చిన ఓ భక్తుడు అందరిని ఆకట్టుకున్నాడు. అలంకార ప్రియుడు శ్రీవెంకటేశ్వరుడి చెంత ఒక భక్తుడు భారీ ఆభరణాలతో దర్శనమిచ్చాడు. వెల కట్టలేని ఆభరణాలు వజ్ర వైఢూర్యాలతో భక్తులకు దర్శనమిచ్చే బంగారు స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుడు తిరుమల కొండపై అందరిని ఆకట్టుకున్నాడు.బంగారం ఎక్కువగా మహిళలు వేసుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. కానీ దీనికి భిన్నంగా హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్ ఒంటి నిండా బంగారంతో దర్శనమిచ్చాడు. దాదాపు 5 కిలోల బంగారు ఆభరణాలు ధరించి తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు శ్రీవారిని దర్శించు కునేందుకు వేచి ఉన్న విజయ్ కుమార్ ధరించిన ఆభరణాలు భక్తుల దృష్టిని ఆయన వైపు మళ్లించాయి. మెడలో చేతికి ఇలా ఒళ్ళంతా బంగారు ఆభరణాలు ధరించిన విజయ్ కుమార్‌ను తోటి భక్తులు ఆసక్తిగా గమనించారు.



## కేసీఆర్‌ను మరోసారి
## సీఎంను చేయడమే బీఆర్ఎస్ లక్ష్యం

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 01 :** కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.. తమ పాత్ర తాము పోషిస్తున్నామని.. కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడూ రావాలో అప్పుడే వస్తారంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫార్ములా%-%ఈ రేసు కేసు వ్యవహారంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.. తమ పాత్ర తాము పోషిస్తున్నామని.. కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడూ రావాలో అప్పుడే వస్తారంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫార్ములా%-%ఈ రేసు కేసు వ్యవహారంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడిన కేటీఆర్.. ఫార్ములా ఈకేసులో హైకోర్టులో ఏం తీర్పు వస్తుందో చూద్దామంటూ పేర్కొన్నారు. అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడదన్నారు.. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని.. 7న ఈడీ విచారణకు హాజరుపై తమ లాయర్లు నిర్ణయిస్తారన్నారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని.. తనకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందన్నారు.. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసని.. పాపం.. తనను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తనపై ఇది ఆరో ప్రయత్నమని%ॅ% రేవంత్ కు ఏమి దొరకటం లేదంటూ వ్యాఖ్యానించారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 01 :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



# బాసర అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

**బాసర (మన వెలుగు) జనవరి 01 :** బాసర మండల కేంద్రంలో నిజామాబాద్ ఆర్యవైశ్య యువజన సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం నూతన భవనంలోని రెండవ అంతస్తు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మరియు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పల్ సూర్య నారాయణ గుప్త అనంతరం బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు వారికి ఆలయ పూజరులు ఆలయం లోపల వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని. ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 1 నుండి 31వ తేదీ వరకు పోలీస్ ఆక్ట్ అమలు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 01 :** నిర్మల్ జిల్లాలో శాంతిభద్రత దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు ఒకటి జనవరి 2025 నుండి 31 జనవరి 2015 వరకు జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు అందులో కొన్ని అంశాలను తెలిపే ప్రయత్నం చేశారు ఈ నెల మొత్తం 30 పోలీస్ ఆక్ట్ 1961 అమల్లో ఉన్నదని జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నది నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్లు ఊరేగింపులు ధర్నాలు జరపరాదు నిషేధిత ఆయుధం లో ఆయన కత్తులు చాపలు కర్రలు జండా కర్రలు దుడ్డ కర్రలు తుపాకులు పదార్థాలు నేరమునకు పురుగులు ఎటువంటి ఆయుధాలను వాడరాదన్నారు. ప్రజలను ఇబ్బంది చిరాకు కలిగించే దారి తీసే పబ్లిక్ మీటింగ్లను మరియు సమూహంగా జనాలు ఉండే ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు నిషేధించడం జరిగింది. పోలీసులను విరుద్ధంగా ఏ కార్యక్రమాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ షర్మిల తెలియజేయడం జరిగింది




# ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మీనా

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 01 :** నిర్మల్ సబ్ డివిజనల్ ఏఎస్పీగా నూతనంగా నియమితులైన రాజేష్ మీనా బుధవారం సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఎస్పీ జానకి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నిర్మల్ సబ్ డివిజన్ సమస్యలపై చర్చించారు కాగా రాజేష్ నేను రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవారు ఐఐటి జోధ్పూర్ లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు 2022లో ఐపీఎస్ కు ఎంపిక అయ్యారు



# పుట్టపర్తి సాయిబాబా సన్నిధిలో సాయిపల్లవి

చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో మునిగిపోయారు. సామాన్యులతో పాటు సెలబ్రిటీలు కూడా విందులు, వినోదాల్లో మునిగి తేలారు. కానీ న్యాచురల్ బ్యూటీ, హీరోయిన్ సాయి పల్లవి మనసు మాత్రం ఆధ్యాత్మికం వైపు వెళ్లింది.న్యాచురల్ బ్యూటీ సాయిపల్లవికి దేవుడిపై నమ్మకం ఎక్కువ. అందుకే తరచూ తీర్థయాత్రలు చేస్తుంటుంది. ప్రముఖ దేవాలయాలను సందర్శించుకుంటుంది. ఇటీవలే వారణాసి వెళ్లి అక్కడ కాశీ విశ్వనాథుడు, అన్నపూర్ణదేవీ అమ్మవారిని దర్శించుకుంది సాయి పల్లవి. ప్రత్యేకంగా పూజలు కూడా చేసింది. అంతకు ముందు తన చెల్లి, ఫ్రెండ్స్ తో కలిసి ఆస్ట్రేలియాకు కూడా వెళ్లొచ్చింది. ఇక తాజాగా న్యూ ఇయర్ వేళ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి సాయి బాబాను దర్శించుకుంది సాయి పల్లవి. హీరోయిన్ గా కాకుండా సామాన్యురాలిగా భక్తుల్లో కలిసిపోయి ధ్యానం, భజనలు చేసింది. కొత్త సంవత్సరం పురస్కరించుకుని పుట్టపర్తి సాయిబాబా వారి ప్రశాంతి నిలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే సాయి పల్లవి కూడా అందరి మధ్య కూర్చొని భజనలు చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతోంది. సాయిపల్లవి సింప్లిసిటీని చూసి అభిమానులు, నెటిజన్లు ఫిదా అవుతున్నారు. కాగా సాయిపల్లవి శ్రీ సత్యసాయిబాబా భక్తురాలు. ప్రతి ఏడాది కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా ఆమె పుట్టపర్తి వచ్చి.. బాబా సమాధిని దర్శించుకుంటారు. ఇటీవల సాయి పల్లవి నటించిన అమరన్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ప్రస్తుతం ఆమె అక్కినేని నాగచైతన్యతో తెలుగులో తండేల్ సినిమాలో నటిస్తోంది. చందూమొండేటి దర్శకత్వంలో ఈ మూవీ రూపొందుతుంది. ఫిబ్రవరీలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. దీంతో పాటు బాలీవుడ్ లో రామాయణం అనే సినిమాలో సీతగా కనిపించనుందీ న్యాచురల్ బ్యూటీ. నితీశ్ తివారీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా నటిస్తున్నాడు.కేజీఎఫ్ ఫేమ్ యశ్ రావణుడిగా కనిపించనున్నాడు.



# నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచన చేసిన పోలీసులు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 01 :** బాసర పవిత్ర గోదావరి నది బ్రిడ్జి వద్ద గత కొంతకాలంగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యలకు పాల్పడడం తీవ్ర ఆందోళన కలిగించిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా నూతన సంవత్సరంలో కొత్త ఆలోచన విధానంతో ఆత్మహత్యల నివారణకు జిల్లా పోలీసులు గోదావరి నది బ్రిడ్జికి ఇరువైపులా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.నేరుగా జిల్లా ఎస్పీ.డాక్టర్ జానకి షర్మిల రంగంలోకి దిగి గోదావరి నదిలోకి దూకే బాధితుల గల కారణాలను సంబంధిత సిఐ.మల్లేష్,ఎస్సై.గణేష్నువివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీసులకు సంబంధిత బాధితుల ఆత్మహత్యల నివారణకై తగు సలహాలు,సూచనలు చేస్తూ గోదావరి నది బ్రిడ్జి కి సీసీ కెమెరాలు,24/7 పోలీస్ ల పహారా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.బ్రిడ్జికి ఇరువైపులా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అందరికీ అవగాహనతో పాటు ఆశ్చర్యానికి గురి చేశారు.దీంతో పలువురు ఫ్లెక్సీలను చూసి శభాష్ సూపర్ పోలీస్ అంటూ అభినందనలు తెలిపారు.




# జాతీయ రహదారిపై చిరుత సంచారం

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 01 :** దిలావార్పుర్ మండలం బైంసా – నిర్మల్ జాతీయ రహదారి వద్ద కాల్వ శివారంలోని అడవుల్లో చిరుత సంచారం అలజడి రేపొంది మంగళవారం తెల్లారాల జామున నిర్మల్ కు వెళ్తున్న ప్రయాణికులకు చిరుత రోడ్డు దాటుతుండగా కనిపించింది దీనితో వారు తీవ్ర భయాందోళన గురయ్యారు పలువురు చిరుత మొబైల్ ఫోన్లో చిత్రీకరించారు అనంతరం కాలువ అటవీ ప్రాంతంలోకి చిరుత పులి వెళ్లే పోయి దాన్నారు




# నిందితులను త్వరలోనే పట్టుకుంటాం

## - జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 01 :** ఆత్మహత్య చేసుకున్న వంశీ కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు నిర్మల్ కు వంశీకృష్ణ పార్ట్నర్షిప్ ల వేధింపులకు భరించలేక ఆత్మహత్య చేసుకున్న రాని వారిని అరెస్ట్ చేయాలని సోమవారం వంశీకృష్ణ కుటుంబికులు ఎస్పీ జానకి షర్మిల ను కలిశారు నిందితుల కోసం రెండు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి గాలిస్తున్నమన్నారు త్వరలోనే వారిని పట్టుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు ఎస్పీ హామీని ఇచ్చినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు



# గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 01 :** సమగ్ర శిక్ష కా కాంట్రాక్టర్ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ 23 రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగులను చిన్నచూపు చూస్తుందని వాపోయారు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు



# శిశువును నిలోఫర్ వైద్యులు కాపాడారు

శిశువు పరిస్థితి విషమంగా ఉండటంతో ఆరు రోజులపాటు కార్పొరేట్ ఆసుపత్రి ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. దీంతో సూడాన్ దంపతుల వద్ద డబ్బులు పూర్తిగా అయిపోవడంతో శిశువును నిలోఫర్ కు రిఫర్ చేసిన వైద్యులు. శిశువును అడ్మిట్ చేసుకున్న నిలోఫర్ డాక్టర్లు నెల రోజులపాటు పూర్తి ఉచితంగా చికిత్స అందించారు.సూడాన్ దేశానికి చెందిన ఓ శిశువుకు హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రి వైద్యులు పునర్జన్మ ప్రసాదించారు. అత్యంత విషమ శిశువు పరిస్థితి పరిస్థితుల్లో ఉండడంతో సుమారు నెల రోజులపాటు నిలోఫర్ లో పూర్తి ఉచితంగా వైద్యం అందించారు. సూడాన్ దేశానికి చెందిన దంపతులు ఐవీఎఫ్ ద్వారా బిడ్డను కనేందుకు సంవత్సరం క్రితం హైదరాబాద్ కు వచ్చారు. ఓ కార్పొరేట్ హాస్పిటల్ లో సయీదా అబ్దుల్ వాహెద్ అనే మహిళ ఐవీఎఫ్ చేయించుకుని నెలరోజుల క్రితం మగ పిల్లాడికి జన్మనిచ్చింది. శిశువుకు పుట్టుకతోనే బ్లడ్ ఇన్ఫెక్షన్, బ్రెయిన్ ఇన్ఫెక్షన్, ఊపిరితిత్తుల్లో సమస్య ఉన్నట్టుగా వైద్యులు గుర్తించారు.శిశువు పరిస్థితి విషమంగా ఉండటంతో ఆరు రోజులపాటు కార్పొరేట్ ఆసుపత్రి ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. దీంతో సూడాన్ దంపతుల వద్ద డబ్బులు పూర్తిగా అయిపోవడంతో శిశువును నిలోఫర్ కు రిఫర్ చేసిన వైద్యులు. శిశువును అడ్మిట్ చేసుకున్న నిలోఫర్ డాక్టర్లు నెల రోజులపాటు పూర్తి ఉచితంగా చికిత్స అందించారు. శిశువు తల్లిదండ్రులకు భోజన వసతి కుడా ఏర్పాటు చేశారు. శిశువు పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశారు నీలోఫర్ వైద్యులు.తన బిడ్డను బతికించిన డాక్టర్లకు ఆ తల్లి (43 ఏళ్లు) కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇప్పటికే ఐదుసార్లు అబార్షన్ అయిందని, ఎన్నో ఏళ్లుగా పిల్లల కోసం తపించామని ఆమె తెలిపారు. చావుబతుకుల్లో ఉన్న తన బిడ్డకు నిలోఫర్ వైద్యులు పున ర్జన్మను ప్రసాదించారన్నారు. విషమ పరిస్థితిలో ఉన్న శిశువుకు ట్రీట్మెంట్ అందించిన డాక్టర్ల బృందాన్ని, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అభినందించారు.



## చర్చి గాగిలా పూర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 01 :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని దుండిగల్ మున్సిపా లిటి చర్చి గాగిల్లాపూర్‌లోని నూతన సంవత్సర వేడుకలో పాల్గొన కౌన్సిలర్ జోస్పిన్ సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాం కంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పవన్ రెడ్డి, మరియు మహిళలు యువతి యువకులు పాల్గొన్నారు.

